
# మన్ కీ బాత్

వాల్.2



# మన్ కీ బాత్
## వాల్.2

**Authors**
Sharda Mohan and Shashi Mukherjee

**Illustrations and Cover Art**
Dilip Kadam

**Assistant Artist**
Ravindra Mokate

**Production**
Amar Chitra Katha

**Published by**
Amar Chitra Katha Pvt. Ltd


Telugu

ISBN – 978-81-19242-63-4

Amar Chitra Katha Pvt. Ltd, June 2023

© Ministry of Culture, Govt of India, June 2023
All rights reserved. This book is sold subject to the condition that the publication may not be reproduced, stored in a retrieval system (including but not limited to computers, disks, external drives, electronic or digital devices, e-readers, websites), or transmitted in any form or by any means (including but not limited to cyclostyling, photocopying, docutech or other reprographic reproductions, mechanical, recording, electronic, digital versions) without the prior written permission of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition being imposed on the subsequent purchaser.

You can now get ACK stories as part of your classroom with **ACK Learn**, a unique learning platform that brings these stories to your school with a range of workshops. Find out more at **www.acklearn.com** or write to us at **acklearn@ack-media.com**.



మనం COVID-19 మహమ్మారి యొక్క అత్యంత ఘోరమైన సమయంలో జీవించాము. మనమందరం చాలా కాలం పాటు మన కుటుంబాలతో కలిసి ఇంట్లో ఉండవలసి వచ్చిన సమయం అది. మనలో కొందరికి అది, తమ తల్లిదండ్రులు, తమ తోబుట్టువులు మరియు వారితో నివసించే వారితో వారు సన్నిహితంగా ఉన్న గొప్ప సమయం.కానీ మనలో చాలా మందికి అది చాలా కష్టకరమైన సమయం. మీరు నిరంతరం చాలా సన్నిహితంగా ఎలా జీవిస్తారు?

దురదృష్టవశాత్తు, ఈ సమయంలో, ఒక కుటుంబంగా మనల్ని కలిపి ఉంచిన మన సంప్రదాయాలను మనం చాలా సంవత్సరాలుగా నిర్లక్ష్యం చేస్తున్నామని తెలుసుకున్నాం. ఈ సంప్రదాయాలు లేకుండా, కొన్ని కుటుంబాలకు కలిసి ఉంది ఆనందాన్ని పొందడం కష్టం అనిపించింది.

మనల్ని కుటుంబంగా కలిపి ఉంచిన ఒక ముఖ్యమైన సంప్రదాయం కథలు చెప్పడం. పూర్వం ఒక కుటుంబంలోని పెద్దలు పిల్లలకు కథలు చెబుతూ గడిపేవారు. ఇది కుటుంబంలో ఆనందం, శక్తి మరియు ఏకత్వ భావనతో నింపడానికి ఉపయోగపడేది.

కథలు సృజనాత్మకతను మరియు సున్నితత్వాన్ని బయటకు తెస్తాయి. ఆత్మ ఉన్న ప్రతి చోట కథ ఉంటుంది. నేను చాలా చిన్న వయస్సులో ఉన్నప్పుడు, భారతదేశం మొత్తం ప్రయాణించాను, గ్రామాల తర్వాత  గ్రామాలను సందర్శించాను. నేను ఎప్పుడూ పల్లెటూరిలో పిల్లలతో తప్పకుండా మాట్లాడేవాడిని. నాకు ఒక కథ చెప్పమని నేను తరచుగా వాళ్ళను అడుగుతాను.

వాళ్ళు, “లేదు అంకుల్, మేము మీకు ఒక జోక్ చెబుతాము, తర్వాత మీరు మాకు ఒక జోక్ చెప్పండి” అని జవ్వాబు ఇచ్చేవాళ్ళు.  ఈ పిల్లలకు కథలు వినే ఆనందం కూడా తెలియదని నేను ఆశ్చర్యపోయాను! భారతదేశంలో కథలు చెప్పే సంప్రదాయం పురాతన కాలం నాటిది. అది పంచతంత్రం, హితోపదేశం లేదా కిస్సా గోయి లోని  కథలు కావచ్చు. జ్ఞానాన్ని అందించే జంతువులు మరియు పక్షులతో కథలు ఉన్నాయి మరియు విలువలను బోధించే మతపరమైన కథలు ఉన్నాయి.

ఈరోజు, సొంతంగా కథ చెప్పే వేదికలను ప్రారంభించిన వారు చాలా మంది ఉన్నారు. అమర్ వ్యాస్ మరియు అతని స్నేహితులు gaathastory.in ని  ప్రారంభించారు. వైశాలి వ్యవహారే దేశ్‌పాండే గ్రామ ప్రజలు మరియు రైతుల గురించి చెప్పే కథలను ప్రాచుర్యంలోకి తెచ్చారు. బెంగుళూరుకు చెందిన విక్రమ్ శ్రీధర్, బాపు కథలు చెప్పడంలో ప్రత్యేక అభిరుచి ఉన్న కథకుడు. చెన్నైకి చెందిన శ్రీవిద్యా వీరరాఘవన్, kathalaya.orgకి  చెందిన గీతా రామానుజం, వీరి గురించి మీరు మరింత తెలుసుకోవాల్సిన అవసరం ఉన్న అద్భుతమైన కథకులు.

నా ప్రోగ్రాం మన్ కీ బాత్ నుండి కథకులు మరియు అనేక ఇతర స్ఫూర్తిదాయకమైన వ్యక్తుల గురించి మనకు మరిన్ని కథలు చెబుతున్న, నాయర్ సర్‌ని అతని పాఠశాలలో కలుద్దాం.





*కథ చెప్పే ప్రాచీన ఉర్దూ కళ


^మహాత్మా గాంధీ


# కంటెంట్‌లు


| | | |
|---|---|---|
| 1 | అంతా కథల గురించే | 3 |
| 2 | వీరేంద్ర యాదవ్ | 7 |
| 3 | ఉష దూబే | 10 |
| 4 | టి. శ్రీనివాసాచార్య | 13 |
| 5 | అనుదీప్ మరియు మినుషా | 15 |
| 6 | సల్మాన్ | 18 |
| 7 | యెన్. ఎస్. రాజప్పన్ | 20 |
| 8 | సీ. వీ. రాజు | 23 |
| 9 | భగీరథి అమ్మ | 26 |
| 10 | రాజేంద్ర జాదవ్ | 28 |
| 11 | గాయత్రి | 30 |


అంతా కథల గురించే
వేసవి సెలవులు ముగిసి పిల్లలంతా తిరిగి పాఠశాలకు చేరుకున్నారు.
హలో ఇక్బాల్! నేనొస్తున్నా ఆగు.
హేయ్ శ్రేయస్! నిన్ను చూడటం ఆనందంగా ఉంది.
గుడ్ మార్నింగ్, నాయర్ సర్!
గుడ్ మార్నింగ్ శారదా. హలో పిల్లలు, ఎప్పటిలాగే మీ అందరినీ లాస్ట్ పీరియడ్ లో కలుస్తాను.
చాలా కథలతో కదా?
హ హ హ! అవును, చాలా కథలతో.
నాయర్ సర్ అంటే పిల్లలందరికీ చాలా ఇష్టం, ఎందుకంటె తను పిల్లలకు చాల ఆసక్తికరమైన కథలు చెప్పేవారు, అన్ని ప్రధాన మంత్రి గారి రేడియో ప్రోగ్రాం, మన్ కీ బాత్ నుంచి.
అనుకున్నట్టుగానే, రోజు చివరిలో, అతను ఎప్పటిలాగే పెద్ద చిరునవ్వుతో లోపలికి వచ్చాడు.
నాయర్ సర్, ఈరోజు కథ దేని గురించి?
ఈరోజు కథ కథల గురించి.
అది ఎలా కుదురుతుంది?


నాయర్ సర్ అందరిని కుర్చీల్లో కూర్చోమని సైగ చేసాడు. అందరూ కూర్చున్న తరువాత -
ఓసారి, కరోనా లాక్డౌన్ సమయంలో, మన ప్రధాని బెంగళూరుకి చెందిన ఒక కథకుల బృందంతో మాట్లాడారు. వారు బెంగుళూరు స్టోరీటెల్లింగ్ సొసైటీ అనే గ్రూపుకు చెందినవారు.
వాళ్ళ పేర్లు అపర్ణ, ఆత్రేయ, శైలజ సంపత్, సౌమ్య శ్రీనివాసన్, అపర్ణ జైశంకర్ ఇంకా లావణ్య ప్రసాద్. వారిలో ప్రతి ఒక్కరు ఒక ప్రొఫెషనల్, కథలు చెప్పడం పట్ల మక్కువ కలిగి ఉన్నవాళ్లు.
నిజానికి, లావణ్య ప్రసాద్ వృద్ధులతో కూర్చుని వారి కుటుంబాల కోసం వారి కథలను వ్రాసుకుంటుంది!
అవును, మా తాతగారు భారత దేశానికి స్వతంత్రం వచ్చిన రోజు గురించి కథలు చెప్పారు. ఆయన అప్పుడు చిన్న పిల్లవాడు, కానీ తనకు ముంబైలో తన తల్లిదండ్రులతో కలిసి వెళ్ళిన ట్రామ్ రైడ్‌లు ఇప్పటికీ గుర్తున్నాయి. ఆ రోజు రైడ్‌లు అన్నీ ఉచితం చేసారంట !
మా తాతయ్య సైన్యంలో ఉండేవారు. ఆయన పోరాడిన ఇండో-చైనా యుద్ధం గురించి నాకు చాలా కథలు చెప్పారు.
నేను కూడా మా కుటుంబం నుంచి కథలు తెలుసుకుంటాను.
అది అద్భుతమైన ఆలోచన. మన ఇళ్లలోని పెద్దవాళ్ళ నుంచి కథలను తెలుసుకొని, వాటిని ఇక్కడ అందరితో పంచుకుందాం. ఇప్పుడు, మన్ కీ బాత్ కార్యక్రమంలో ఆరోజు ఆ కథకుల్లో ఒకరు చెప్పిన కథ మీకు చెబుతాను.
అవును! అవును! కథ విందాం.


రాజా కృష్ణదేవరాయలు చిరాకులో ఉన్నారు.
అవే పాత కూరగాయలు! పొట్లకాయ, గుమ్మడికాయ, బంగాళదుంప! వీటిని తిని తిని విసుగొచ్చేసింది. వంటమనిషిని ఏదైనా కొత్తగా వండమని చెప్పు, లేదండి నేను అతన్ని ఉరితీస్తాను.
అయ్యో!
పాపం ఆ వంటవాడు పరిగెత్తుకుంటూ రాజు గారి సలహాదారు తెనాలి రామకృష్ణ దగ్గరికి వెళ్ళి, తన బాధ చెప్పుకున్నాడు.
రాజు గారికి నేను చేసేవి ఏవీ నచ్చట్లేదు. ఆయన నన్ను ఉరి తీస్తానంటున్నారు.
ఉష్! ఏడుపు ఆపి నేను చెప్పింది విను. నా దగ్గర ఒక ఆలోచన ఉంది.
మరుసటి రోజు భోజనం సమయంలో -
ఇది అద్భుతంగా ఉండాలి, లేదంటే.....
ఆహా! చాలా రుచికరంగా ఉంది!
ఈ అద్భుతమైన కూరగాయ పేరేంటి?
మహారాజా, ఇది ఒక వంకాయ. అది మీలాగే ఒక కిరీటం పెట్టుకొని ఊదా వస్త్రాలు ధరిస్తుంది.
అయితే ఇది వినండి. ఈరోజు నుంచి, నా రాజ్యంలో ప్రజలు అందరు రాజసంతో ఉన్న ఈ వంకాయను మాత్రమే తినాలి. చాటింపు వేయించండి.
ఆ?
ఆ ఆలోచన పని చేస్తోంది!



చాలా బండ్ల నిండా వంకాయలు రాజ్యంలోకి తీసుకురాబడ్డాయి మరియు మిగిలిన కూరగాయలన్నీ మాయమయిపోయాయి.
ప్రతి చోట మరియు ప్రతి ఇంట్లో, వంకాయలను వేర్వేరు విధానాల్లో వండటం మొదలుపెట్టారు.
ఈరోజు నేను వంకాయ పులుసు చేశాను. రేపు వంకాయ భర్తా చేస్తాను, ఎల్లుండి మనం వంకాయ లడ్డూ చేయడానికి ప్రయత్నిద్దాం.
అద్భుతం!
కానీ, కొంత కాలంలోనే -
ఇదుగోండి మహారాజా, వంకాయ రైతా.
ఎంతో రుచికరమైన వంకాయ బిర్యా.....
చాలు! ఇంక వంకాయ వద్దు. నా రాజ్యంలో నుంచి వంకాయను బహిష్కరించండి.
తర్వాత -
నా పాత కూరగాయలన్నీ తిరిగి వచ్చేసాయి! మీరు సాధించారు! మీ ఆలోచన అమోఘమైనది.
హె హే! నా రాజును ఎలా మెప్పించాలో నాకు తెలియకపోతే నేను మంత్రిని ఎలా అవుతాను?

# వీరేంద్ర యాదవ్




*పంటను కోసిన తర్వాత భూమిలో మిగిలిపోయిన మొక్కల కాండాలు మరియు ఇతర అవశేషాలు


*ఫాదర్






* గడ్డిని కాంపాక్ట్ కట్టలుగా కుదించే యంత్రం


^మొక్క లేదా జంతువుల వ్యర్థాలను కాల్చడం ద్వారా లభించే శక్తి

**వ్యవసాయ కార్యకలాపాల ద్వారా విద్యుత్ శక్తిని ఉత్పత్తి చేసే కర్మాగారాలు


తర్వాత కొన్నేళ్లలో వీరేంద్రతో పాటు ఇంకొంత మంది రైతులు తన ఈ కార్యక్రమంలో ఆయనతో కలిసిపోయారు.
మనమందరం భాగం అవ్వగలిగే ఒక వ్యవసాయ సొసైటీని నేను ప్రారంభిస్తున్నాను. దాని ద్వారా మనం ప్రభుత్వం నుండి తక్కువ ఖర్చుతో వ్యవసాయ పనిముట్లను పొందుతాము.
తను త్వరలోనే రెండో సొసైటీని ప్రారంభించి, వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ నుంచి పరికరాలపైన 80 శాతం సబ్సిడీ పొందారు. తక్కువ ఖర్చు అంటే ఎక్కువ లాభం అని అర్థం.
కార్యక్రమం విజయవంతమైందన్న వార్త రాష్ట్రమంతటా విస్తరించింది.
హలో, నా పేరు సుజన్ సింగ్, కైతల్ యొక్క డెప్యూటీ కమీషనర్‌ని. మీరు చేస్తున్న అద్భుతమైన పనికి అభినందనలు.
బాబూ, అగ్రికల్చర్ యొక్క డిప్యూటీ డైరెక్టర్, కరమ్ చంద్ గారు, ఇప్పుడే ఫోన్ చేసి నీ పనిని మెచ్చుకున్నారు.
ఎండాకాలంలో, స్టబుల్ పీకేయ్యడానికి సిద్ధంగా ఉన్న సమయంలో, వీరేంద్ర యాదవ్ 200 మందికి పైగా ఉదోగులను తనకు సహాయం చేయడానికి నియమించుకుంటాడు.
నిన్ను చూస్తే నాకు చాలా గర్వంగా ఉంది బాబు. నువ్వు చెత్తను సంపదలోకి మార్చేసావు.
స్టబుల్‌ను కాల్చే సమస్యను పరిష్కరించినందుకు నాకు ఇంకా సంతోషంగా ఉంది. మొత్తానికి, ఇప్పుడు గాలి స్వచ్ఛంగా అనిపిస్తోంది.
అవును, నువ్వు చెప్పింది నిజమే. మీ అమ్మ ఆరోగ్యం అప్పుడే మెరుగవుతోంది కూడా.
వీరేంద్ర యాదవ్ కథను చెబుతూ, స్టబుల్ వంటి సమస్యాత్మక వ్యర్థాలను ఉపయోగకరమైన శక్తిగా మరియు లాభదాయకమైన వ్యాపారంగా మార్చిన విధానం ఆదర్శప్రాయమని ప్రధానమంత్రి అన్నారు.



ఉష దూబే
ఢిల్లీలో చాలా వేడిగా ఉన్న ఒకరోజు
ఆహ్....ఇలాంటి రోజు పాఠశాలకు రావడం చాలా భయంకరంగా ఉంది.
అవును! ఆన్‌లైన్ క్లాసులు చాల బాగుండేవి!
మనకు ఆన్‌లైన్ క్లాసులు ఉన్నప్పుడు నువ్వు వాటి గురించి కూడా ఇలాగే మాట్లాడావు!
ఆన్‌లైన్ క్లాసులు నీకు బాగా అనిపించి ఉండచ్చు, కానీ వందల మంది పిల్లలు బాధపడ్డారు! ఈరోజు ఆఖరి పీరియడ్‌లో, నేను నీకు 'కితాబొంవాలీ దీదీ' గురించి చెబుతాను.
హుర్రే, మన్ కీ బాత్ కథ!
కోవిడ్-19 మహమ్మారి సమయంలో లాక్డౌన్ ప్రకటించినప్పుడు, మధ్యప్రదేశ్‌లోని సింగ్రౌలీకి చెందిన పాఠశాల ఉపాధ్యాయురాలు ఉష దూబే ఆందోళన చెందారు.
ఆన్‌లైన్ క్లాసులా? వాటికి హాజరు అయ్యేందుకు మన పిల్లల దగ్గర పరికరాలు కానీ ఇంటర్నెట్ కానీ లేవు. వాళ్ళు ఎలా చదువుకుంటారు?
ఆమె ఆందోళనను ఆమె విద్యార్థులకు కూడా అలాగే అనిపించింది.
మీ క్లాసులు ఎలా జరుగుతున్నాయి, మహిమ?
నేను శ్రద్ధతో వినడానికి ప్రయత్నిస్తున్నాను, కానీ ఆన్‌లైన్ క్లాసులను అనుసరించడం కష్టంగా ఉంది, టీచర్. ప్రతీఒక్కరు ఇంట్లోనే ఉండటంతో, నేను డిస్ట్రాక్ట్ కూడా అవుతున్నాను.


ఉష తన విద్యార్థి మహిమ సింగ్‌తో చేసిన చర్చలు ఒక అద్భుతమైన ఆలోచనకు దారితీశాయి.
మహిమ, పిల్లలు పాఠశాలకు వెళ్లలేకపోతే, పాఠశాలనే వాళ్ళ దగ్గరికి తీసుకు వెళదాం.
మీరు ఏమంటున్నారు టీచర్?
తన స్కూటర్‌ను ఉపయోగించి, ఉష తన విద్యార్థుల కోసం ఒక మొబైల్ లైబ్రరీని ఏర్పాటు చేసింది.
అది ఒక గొప్ప ఆలోచన!
ఉష మరియు మహిమ ఒకటి నుంచో మరొక ఊరికి తిరుగుతూ లైబ్రరీని ఏర్పాటు చేసి విద్యార్థులకు బోధించారు.
ఈ టెక్స్ట బుక్‌ను తీసుకొచ్చినందుకు చాలా ధన్యవాదాలు అక్కా!
మన డైజెస్టివ్ ట్రాక్ట్‌లో ఫుడ్ ఎలా డైజెస్ట్ అవుతుందో నీకు అర్థమైందా?
అర్థమయింది! క్రిందటి వారం మా ఆన్‌లైన్ క్లాసులో దాని గురించి చెప్పారు, కానీ ఇంటర్నెట్ సరిగ్గా పని చేయక పోవడంతో చాలా విషయాలు మిస్ అయ్యాను.
మహిమ అక్కా, నేని దీన్ని సరిగ్గా సాల్వ్ చేసానా?
అవును, బాగా చేసావు!





*హిందీలో పుస్తకాలతో ఉన్న అక్క అని అర్థం

^ధైర్యానికి వందనం




*మత పెద్దలకు లేదా గురువులకు ఇచ్చే గౌరవపూర్వకమైన బిరుదు
^పవిత్రమైన పదాలు లేదా పదబంధాలు


**వర్షిప్
^^రోజువారీ ఆలయ ఆచారాల పైన ఒక పుస్తకం





*తమిళ్ లో నాన్న అని అర్థం

^తమిళ్ లో తాత అని అర్థం


# అనుదీప్ మరియు మినుష




ఈరోజు క్లాస్‌రూంలు అసలు శుభ్రంగా కనిపించడం లేదు. కారిడార్లు కూడా మురికిగా కనిపిస్తున్నాయి.
పనివాళ్ళు ఇద్దరికీ ఒంట్లో బాగా లేదు, సర్. వాళ్ళు రెండు రోజులుగా రావట్లేదు.
మేము మా క్లాస్‌రూంలు శుభ్రం చేసుకోవడానికి ప్రయత్నించాం, కానీ పాఠశాల చాలా పెద్దగా ఉంది. పాఠశాల మొత్తాన్ని మేము ఎలా శుభ్రం చేయగలం?
చెప్పాలంటే, మీరంతా కలసి ప్రతిరోజు కాస్త పని చేస్తే చాలు, మొత్తం పాఠశాలను శుభ్రం చేయడం పెద్ద పని ఏమీ కాదు. ఒక బీచ్ మొత్తాన్ని శుభ్రం చేసిన అనుదీప్ మరియు మినుష గురించి నేను మీకు చెప్తాను. మన ప్రధానమంత్రికి కూడా వారి కథ స్ఫూర్తిదాయకంగా అనిపించింది.
నవంబర్ 2020లో, కర్ణాటకలోని బిందూర్‌లో, అనుదీప్ హెగ్డే మరియు మినుష కంచన్ తమ కొందరు స్నేహితులు మరియు కుటుంబ సభ్యుల సమక్షంలో వివాహం చేసుకున్నారు.
చిరకాలం సంతోషంగా ఉండండి!
కోవిడ్-19 సమయం అయినా కూడా అది ఒక అందమైన వేడుక.
కొన్ని రోజులకి -
మనం మన హనీమూన్‌కి లక్షద్వీప్‌కి వెళ్తే ఎలా ఉంటుంది అంటావ్?
నాకు హిమాచల్‌కి వెళ్లాలని ఉంది. కానీ ప్రతీచోటా కోవిడ్ ఉంది, ఇప్పుడు ప్రయాణించడం ప్రమాదకరం.
ఎక్కడికీ వెళ్లలేక, వాళ్లిద్దరూ సాయంత్రం సమయాల్లో దగ్గరలో ఉన్న సోమేశ్వర్ బీచ్‌లో గడపాలనుకున్నారు.
నాకిక్కడ చాలా బాగుంది.
అవును. సూర్యుడు ఇంకా ఈ మట్టి, లోక్డౌన్ అంత చెడ్డదేమీ కాదు.





*కర్ణాటకలోని కుందపురాలో స్నేహితుల బృందం ప్రారంభించిన సిటిజెన్-లెడ్ క్లీన్-అప్ డ్రైవ్. ఇప్పుడు, చాలా మంది వాలంటీర్లు తమ ఆదివారాలను ఈ ప్రాజెక్ట్‌కి అంకితం చేస్తున్నారు.



కొన్ని రోజుల తరువాత -
పర్లేదు. మనం బీచ్‌లో చాలా భాగాన్ని శుభ్రం చేసినట్లు కనిపిస్తోంది.
అవును మనం చేసాం. కానీ మనతో ఇంకొంత మంది తోడైతే బాగుంటుంది.
దానికి ఒక దారుంది!
అనుదీప్ వారి కార్యక్రమం గురించి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు.
కొంత కాలానికి -
నా పేరు మంజునాథ్.
నా పేరు హసన్. మేము మీ ఈ క్లీన్-అప్ డ్రైవ్‌లో మీతో చేరుదామని వచ్చాము.
ఇది చాలా గొప్ప విషయం!
తొందర్లోనే చాలా మంది వాళ్ళంతట వాళ్ళే వచ్చి వారితో చేరారు.
వాళ్లంతా కలిసి , బీచ్‌ని 80 శాతం శుభ్రం చేసారు, ఇంకా సుమారుగా 800 కేజీల చెత్తను సేకరించారు.
బీచ్ ఎంత అందంగా ఉందో చూడు.
ఇది మళ్ళీ ఊపిరి పోసుకున్నట్టుగా ఉంది.
కొన్ని రోజుల తరువాత -
ఇలాంటి ఒక చిన్న క్లీన్-అప్ డ్రైవ్‌కి అంత ఆదరణ లభించింది అంటే, మనం ఇంకా చాలా చేయగలం! మూవీ నైట్స్ ఏర్పాటు చేస్తే ఎలా ఉంటుంది? మన లోకల్ మత్స్యకారులకు పరిశుభ్రత గురించి మరింత అవగాహన కల్పించేందుకు సముద్ర జీవాల గురించిన డాక్యుమెంటరీలను ప్రదర్శించవచ్చు.
తప్పకుండా! అంతటితో మన పని అయిపోదు. నిజానికి, అప్పుడే అది మొదలవుతుంది.
అనుదీప్ ఇంకా మినుష తమ మంచి పనులను కొనసాగిస్తున్నారు. వాళ్ళ నినాదం ఏంటంటే, 'మనం అంతా కలిస్తే మార్పును తీసుకురావచ్చు'.

# సల్మాన్



సర్, యాక్సిడెంట్‌లో కాలు పోగొట్టుకున్న మా అంకుల్‌కి, ఆర్టిఫిషల్ కాలును పెట్టారు. అది చూడటానికి ఒక రోబో కాలులా అద్భుతంగా ఉంది, కానీ దాంతో నడవడం ఆయనకు కష్టాంగా ఉంది.
అవును, సుజిత్. దానికి అలవాటు పాడటానికి కాస్త సమయం పట్టచ్చు.
ఆర్టిఫిషల్ లింబ్ తో పోటీలలో గెలిచిన ఒక అథ్లెట్ గురించి నేను విన్నాను.
అది నిజమే, పారుల్. శారీరక సవాళ్ళను ఎదురుకొన్న వ్యక్తులు వివిధ రంగాల్లో గొప్ప విజయాలు సాధించారు. ఈ రోజు మన కథ, నడవలేకపోయిన కూడా విజయవంతమైన వ్యాపారవేత్తగా మారిన సల్మాన్ గురించి.
సల్మాన్ ఉత్తర్ ప్రదేశ్‌లోని హమీర్‌పూర్ అనే గ్రామంలో జన్మించాడు. అతను చాలా చిన్న వయస్సులో ఉన్నప్పుడు
సల్మాన్‌కు చాలా జ్వరంగా ఉంది, ఆగకుండా ఏడుస్తూనే ఉన్నాడు.
వెంటనే తనని ఆసుపత్రికి తీసుకువెళదాం.
కొద్దిసేపటికి -
సల్మాన్‌కు పోలియో సోకింది. తన కాళ్ళు చాలా బలహీనంగా ఉన్నాయి. త్వరలో కండరాలు బలహీనపడవచ్చు, ఇది అతని నడిచే సామర్థ్యం మీద ప్రభావితం చూపుతుంది.
ఓహ్, తను ఈ ప్రపంచంలో ఎలా బ్రతకగలడు?
సల్మాన్ పెరిగేకొద్దీ తన కళ్ళు బలహీన పడ్డా కూడా, తను దృఢ సంకల్పంతో పెరిగాడు. తను తన 12వ తరగతి పరీక్షలు పూర్తి చేసాక -
ఇంక నా కాళ్ళ మీద నేను నిలబడాలనుకుంటున్నాను అమ్మా. నేను ప్రభుత్వ ఉద్యోగాలకు అప్లై చేడయం మొదలుపెడితాను.



తను ఎంత ప్రయత్నించినా కూడా, తనకు పని దొరకలేదు. ఒక రోజు -
నాకు ఎవ్వరూ ఉద్యోగం ఇవ్వకపోతే, నేను నా సొంత కంపెనీని మొదలుపెడతాను.
తరువాత కొన్ని సంవత్సరాలలో, సల్మాన్ చెప్పులు మరియు డిటర్జెంట్ల తయారీ నేర్చుకున్నాడు. లోన్ సాయంతో, టార్గెట్ అనే తన సొంత కంపెనీని స్థాపించాడు.
రండి, మీకు చెప్పులు ఎలా కుట్టాలో నేర్పిస్తాను.
కంపెనీకి చాలా మంచి పేరు వచ్చింది. ఒక రోజు -
నేను ఒక యాక్సిడెంట్‌లో ఒక చేతిని కోల్పోవడంతో, నాకు ఎక్కడా ఉద్యోగం దొరకట్లేదు. నాకు ఎవరైనా ఉద్యోగం ఇస్తారా?
నువ్వు ఇక్కడ ఏమి చెయ్యగలవో చూద్దాం. మన లాంటి వాళ్లకు ఉద్యోగం దొరకడానికి ఇంకా బాగా పనిచేయడానికి సమాన అవకాశాలు లభించాలి.
తరువాత రెండు సంవత్సరాలలో, శారీరిక సవాళ్ళని ఎదురుకుంటున్న ఎంతో సల్మాన్ ఉపాదిని కల్పించాడు.
మా దగ్గర ఇప్పుడు 30 మంది వికలాంగులు పనిచేస్తున్నారు. ఒక రోజు అలాంటి వాళ్లకి చాలా మందికి పని కల్పించడమే నా కల.
సల్మాన్ కథను ప్రధానమంత్రి మన్ కీ బాత్‌లో వివరించారు.
సల్మాన్ భాయ్, మీ ధైర్యం గురించి ప్రధానమంత్రి గారు మాట్లాడుతుంటే వినడానికి సంతోషంగా అనిపించింది.
మీరే మాకు ఆదర్శం. మిమ్మల్ని చూస్తుంటే మాకు గర్వంగా ఉంది.
ధన్యవాదాలు!


# యెన్. ఎస్. రాజప్పన్






*కేరళలోని ఒక ఫేమస్ లేక్, టూరిస్టులకు పాపులర్ డెస్టినేషన్ కూడా.


రాజప్పన్ రోయింగ్ మొదలుపెట్టినప్పుడు -
ప్లాస్టిక్ ఫిష్ ఆ? నేను కూడా వాటిని చూడచ్చా రాజప్పన్?
తప్పకుండా! దా.
కాసేపటికి -
చూడు, ఇవి ఈరోజు నేను పట్టుకున్నవి! పద ప్లాస్టిక్. నిన్ను ఇక్కడి నుంచి పంపించేద్దాం.
ఓహ్, ప్లాస్టిక్ ఫిష్ అంటే ఇవేనా?
కొన్ని గంటల తరువాత -
ఇప్పుడు లేక్ చాలా శుభ్రంగా ఉంది. మీరు దీన్ని చాలా ధైర్యంగా చేసారు. మీకు మీ..... మీకు మీ.....
నా కాళ్ళ సాయం లేకపోయినా అనే కదా? బోట్‌ను రో చేయడం నాకు చాలా సులువు, కాబట్టి దాన్ని ఏదైనా మంచి పని కోసం వాడదాం అనుకున్నా. నేను నీళ్ల నుంచి ప్లాస్టిక్‌ను నీటి నుంచి తీయడంతో పాటు, నాకు దీని నుంచి సంపాదన కూడా వస్తుంది.
మధ్యాన్నం, వాళ్ళు భోజనం చేయడానికి కాసేపు ఆగారు.
మీరు ఇది ఎంత కాలంగా చేస్తున్నారు? ఈ పని చాలా కష్టం కదా?
అయిదు సంవత్సరాలకు పైగా అవుతోంది, చెప్పాలంటే నాకు ఇది ఇబ్బంది కానే కాదు. ఈ లేక్ నా ఇల్లు, దాన్ని శుభ్రం చేస్తే వచ్చే తృప్తి నాకు అన్నిటికంటే విలువైనది.
ఆయనకు అసలు స్వార్థమే లేదు.



చాలా గంటలు శుభ్రం చేసాక, రాజప్పన్ తన బోట్‌ను వడ్డున ఆపాడు.
ఇప్పుడు మీరు ఏం చేస్తారు?
నేను ప్లాస్టిక్‌ను రకాన్ని బట్టి వేరే చేసి, అది మళ్ళీ ఈ నీళ్ళలోకి రాకుండా చూసుకుంటాను. నువ్వు కూడా నాతో ఆ పని చేస్తావా?
తప్పకుండా.


కాసేపటికి -
రాజప్పన్ సర్, రేపు ఇంకా ఎల్లుండి మీ ఈ ప్లాస్టిక్‌ని సేకరించే పనిలో నేను కూడా చేరచ్చా?
తప్పకుండా, బాబు. మనిద్దరం కలిసి మార్పును తీసుకురావచ్చు.



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్‌లో రాజప్పన్ గురించి ప్రస్తావించారు మరియు ప్లాస్టిక్ కాలుష్యం నుండి నీటిని రక్షించడానికి ఆయన విశ్రాంతి తీసుకోకుండా కృషి చేశారని ప్రశంసించారు. కొంత కాలానికి -
రాజప్పన్, మా దగ్గర మీకోసం ఒక సర్ప్రైజ్ ఉంది.


సర్, మీరు మన సంఘం కోసం చేస్తున్న పనిని మెచ్చుకోవడానికి మేము మీకు ఈ కొత్త మోటర్ బోట్ మరియు వీల్ చైర్‌ని బహుమతిగా ఇవ్వాలనుకుంటున్నాము.
ఈ కొత్త మోటర్ బోట్‌తో, రాజప్పన్ వెంబనాడ్ లేక్‌ని మాత్రమే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల్లోని ఇతర జలమార్గాలను కూడా శుభ్రం చేయడానికి తన ప్రయత్నాలను కొనసాగించాడు.


# సీ.వీ. రాజు




* ఆంధ్ర ప్రదేశ్‌లోని విశాఖపట్టణం జిల్లాలో ఉంది.




కానీ రాజు కాలేజీకి వెళ్లి తిరిగి వచ్చేసరికి, పరిస్థితులు మారిపోయాయి -
పిల్లలు ప్లాస్టిక్ బొమ్మలతో ఎందుకు ఆడుకుంటున్నారు?
వాటిని చవకగా తయారు చేయచ్చు. కళాకారులేమో వేరే ఉద్యోగాల కోసం సిటీకి వెళ్లిపోతున్నారు.
ఏటికొప్పాక బొమ్మల చుట్టూ పెరిగిన రాజు లోపల మెరిసే కళ్ళతో ఉన్న చిన్న పిల్లాడు దీనిని ఒప్పుకోలేదు. ఏదైనా చేయాలనే ఆలోచన తనని ప్రేరేపించింది.
తను కళాకారుల కోసం "పద్మావతి అసోసియేట్స్ అనే కో-ఆపరేటివ్ సొసైటీని స్థాపించాడు.
ఈ ప్రాచీనమైన కళ మన ఊరికి గుండె లాంటిది. దాన్ని మనం చావనిస్తామ?
వాళ్ళు భారీ ఎత్తున ఉత్పత్తి జరిగే నాణ్యత లేని వాటితో పోటీ పడాల్సి వచ్చింది, కానీ రాజు మరియు తన తోటి కళాకారులు ఆ సవాలును ఎదురుకొన్నారు.
అంకుడు చెక్క విరిగిపోకుండా మనకు కావాల్సిన ఆకారంలోకి మార్చుకునేంత మృదువుగా ఉంటుంది.
అయితే అంకుడు చెక్కను సంపాదించడానికి మనం అటవీ శాఖతో పనిచేద్దాం.
ఉత్పత్తి పెరగడంతో, ఆ బొమ్మలను రాజు దేశవ్యాప్తంగా జరిగే వాణిజ్య ప్రదర్శనలకు తీసుకు వెళ్ళేవాడు.
నేను అంతర్జాతీయ మార్కెట్ కోసం ప్రత్యేక రకమైన వస్తువులను ఎగుమతి చేస్తాను. నేను పెద్ద ఆర్డర్ చేయాలనుకుంటున్నాను.
మా మొదటి విజయం మాకు ఇక్కడ లభించింది!
కానీ మా సంబరాలు త్వరలోనే ఆగిపోయాయి. ఆ షిప్‌మెంట్‌ను కొన్ని రోజులకు తిరిగి పంపేశారు
వాళ్ళు పెయింట్‌లో సీసం ఉందని చెప్పారు.
కొత్తరకం సింథెటిక్ రంగులతో వచ్చిన సమస్య ఇదే.
ఇంక మనం మన సాంప్రదాయ పద్ధతులకు తిరిగి వెళ్ళాలి.





*జియోగ్రాఫికల్ ఇండికేషన్ (జీఐ) ట్యాగ్ నాణ్యతను కలిగి ఉన్న ఉత్పత్తులను లేదా అవి తయారీ చేయబడ్డ స్థలం నుండి వచ్చిన ఖ్యాతిని సూచిస్తుంది.

^భారతదేశంలో నాల్గవ అత్యున్నత పౌర పురస్కారం


# భగీరథి అమ్మ



మీ అందరికీ ఒక గుడ్ న్యూస్ చెప్పనా? తొందర్లోనే నేను నా ప్లాంట్ బయాలజీ పరీక్షలు పూర్తి చేస్తాను. కాబట్టి, మనం నేచర్ వాక్స్‌కి వెళ్ళినప్పుడు, నేను మీకు మొక్కలు ఇంకా చెట్ల గురించి నేర్పించగలను.
మీరు ఇంకా చదువుకుంటున్నారా, సర్? అది ఎలా సాధ్యం?
ఇంత పెద్ద టీచర్లు కూడా చదువుకోవచ్చని నాకు తెలీదే!
పెద్ద వాళ్ళు కూడా చదువుకోవచ్చు. ఈమధ్యనే మన్ కీ బాత్‌లో, 105 ఏళ్ళ వయస్సులో చదువుకొని పరీక్షలు రాసిన ఒక వ్యక్తి గురించి విన్నాను.
సరిగ్గా చెప్పావ్ శారదా. తన పేరు భగీరథి అమ్మ. కూర్చోండి, నేను మీకు ఆవిడ కథ చెబుతాను.
భగీరథి కేరళలోని ప్రాకులంలో, చదవటం ఇంకా రాయడం అంటే బాగా ఇష్టం ఉన్న చిన్న పిల్ల. కానీ తనకు ఎనిమిది ఏళ్ళు ఉన్నప్పుడు -
నువ్వు బడికి రావట్లేదా భగీరథి?
నాకు చదువుకోవాలనే ఉంది.
లేదు. ఇప్పుడు వాళ్ళ అమ్మ చనిపోయింది కాబట్టి, ఇంటిని ఇంకా తన తోబుట్టువులను తనే చూసుకోవాలి.
భగీరథి మళ్ళీ పాఠశాలకు వెళ్లలేకపోయింది. తరువాత తనకు పెళ్లయింది, తనకు ఆరుగురు పిల్లలుపుట్టారు ఆ తరువాత ఆవిడ భర్త చనిపోయారు.
మీ చదువు మీద దేని ప్రభావం పాడటానికి వీలు లేదు. నాకు కావాల్సింది, మీరు బాగా చదువుకోవడం.
అమ్మ, మేము బాగా చదువుకొని నువ్వు గర్వపడేలా చేస్తాము!
తన పిల్లలు పెరిగిన తరువాత -
నేను ఈ పుస్తకాన్ని చదవచ్చా? నాకు అర్థం కాకపోతే నువ్వు సాయం చేస్తావా?
తప్పకుండా, అమ్మా.
అమ్మా, ముందు ఈ పుస్తకం చదువు. చాలా ఆసక్తికరంగా ఉంటుంది.





*'grandmother' in Malayalam

# రాజేంద్ర జాదవ్


ఇకపై కోవిడ్ నుంచి మనకు అంత హాని లేనందుకు నీకు సంతోషంగా లేదా?
చాలా సంతోషంగా ఉంది, సర్! మమ్మల్ని సురక్షితంగా ఉంచడానికి కృషి చేసిన ప్రజలందరికీవాళ్లందరి వల్లే అది సాధ్యమయింది.
నిజం! ఆ రోగం వ్యాప్తి చెందకుండా కృషి చేసిన డాక్టర్లకు ఇంకా హెల్త్ వర్కర్లకు మనం ఎప్పుడూ రుణపడి ఉంటాం. ఆ సమయంలో తన వంతు సాయం చేసిన రాజేంద్ర జాదవ్ కథను నేను మీకు చెబుతాను.
మన్ కీ బాత్‌లోని కథేనా?
నాయర్ సర్ చిరునవ్వుతో తల నిలువుగా ఊపారు.
2022లో, మహారాష్ట్రలోని,సటానాలో ఒక వ్యక్తి బాధతో వార్తలు చూస్తున్నాడు.
....తాజాగా కోవిడ్-19 కేసులు పెరగడంతో, నాసిక్ రెడ్ జోన్‌గా మారింది.
నా వూరు ఆపదలో ఉంది.
తనే రాజేంద్ర జాదవ్, వ్యవసాయ పరికరాలను తయారు చేయడంలో సంవత్సరాల అనుభవం ఉండి స్వీయ-బోధనతో ఇంజనీర్ అయిన వ్యక్తి.
మీ చేతులు కడుక్కోవడం ఇంకా మాస్క్ పెట్టుకోవడం మర్చిపోవద్దు!
చిన్న మొత్తంలో శానిటైజేషన్ సరిపోదు. ఈ వైరస్ వ్యాప్తిని అరికట్టడానికి మనం ఏదైనా పెద్ద ఎత్తున చేయడం అవసరం.





*ఎన్ఐఎఫ్ అనేది సాంకేతికతలో అట్టడుగు స్థాయి ఆవిష్కరణలను స్కౌట్ చేసి మద్దతు ఇచ్చే సంస్థ.




*ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ




*గాయత్రి వాళ్ళ నాన్న, కాశీలింగం, ఒక మెకానికల్ ఇంజనీర్.


మనం ఈ స్ట్రాప్స్‌తో వీరా హార్నెస్‌కి ఈ చక్రాలను ఎటాచ్ చేయచ్చు. కానీ ఈ పీవీసీ పైప్ ఎందుకు?
తను సులువుగా నడవడానికి ఇంకా పరిగెత్తడానికి, నేను పైపులతో ఆర్టిఫిషల్‌గా తనకు ప్లాస్టిక్ కాళ్ళను తయారుచేస్తున్నాను.
అదిరిపోయింది. వీరాకి కంఫర్ట్ గా ఉండే విధంగా, పైప్ శరీరంతో కలిసే దగ్గర ప్యాడింగ్ ఇస్తాను.
కొంత కాలానికి -
మన డాగ్ కార్టును టెస్ట్ చేసే టైం వచ్చింది. సరిగ్గా నిలబడు వీరా!
కొన్ని రోజులు ప్రాక్టీస్ చేసిన తరువాత -
వీరా ఎలా తిరుగుతున్నాడో చూడండి!
చాల సులువుగా పరిగెత్తుతున్నాడు.
తను చాలా ఎనర్జిటిక్‌గా ఉన్నాడు.
థాంక్ యూ! తను దానికి చాలా కష్ట పడ్డాడు!
వైకల్యం ఉన్న పెంపుడు జంతువులను ఎడాప్ట్ చేసుకోవడానికి మరియు వారి జీవిత నాణ్యతను మెరుగుపరచడానికి మార్గాలను కనుగొనడానికి వారి ప్రయత్నాలు మరింత మందికి స్ఫూర్తినిస్తాయని గాయత్రి ఆశిస్తోంది.



# మన్ కీ బాత్

## వాల్.2

మన్ కీ బాత్ యొక్క రెండవ సంపుటం, ఒక వ్యక్తి యొక్క శక్తిని సెలెబ్రేట్ చేసుకుంటూనే ఉంటుంది.

తన రేడియో కార్యక్రమంలో, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తమ జీవితాలతో అద్భుతాలను చేసిన అనేక మంది పురుషులు మరియు మహిళల సహకారాన్ని హైలైట్ చేశారు.


ఇవి నిజ జీవితంలోని హీరోల కథలు.

తోబుట్టువులను చూసుకునేందుకు చిన్నతనంలో బడి మానేసిన భాగీరథి అమ్మ, ముని మనవరాళ్లు ఉన్నప్పుడు చదువుకుని, 105 ఏళ్ల వయసులో నాలుగో తరగతి పరీక్షలో ఉత్తీర్ణత సాధించింది. ఎన్.ఎస్.

రాజప్పన్ ఐదేళ్ల వయసులో పోలియో బారిన పడినప్పటికీ, 63 ఏళ్ల వయసులో వెంబనాడ్ సరస్సులో అజాగ్రత్త పర్యాటకులు వేసే ప్లాస్టిక్ సీసాలు, ప్యాకెట్ల నుంచి శుభ్రం చేసే పనిలో పడ్డారు.

ఉషా దూబే, కోవిడ్ లాక్‌డౌన్ సమయంలో, పేద కుటుంబాలలోని పిల్లలకు ఆన్‌లైన్ క్లాసులు సాధ్యం కాదని గ్రహించారు.

కాబట్టి, ఆమె తన స్కూటర్‌పై క్లాసుని వారి వద్దకు తీసుకెళ్లింది. మార్పును తీసుకురావడానికి పెద్ద మొత్తంలో డబ్బు లేదా పలుకుబడి అవసరం లేదు ఈ హీరోలు నిరూపించారు.



₹90

www.amarchitrakatha.com
ISBN 978-81-19242-63-4
9 788119 242634